

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

July - December, 2025 | For private circulation only | Volume - 9 • Issue - 19




## రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఎన్జీఓ అవార్డును సాధించిన.. DBRC



CERTIFICATE

SWACHHA ANDHRA AWARDS 2025

STATE LEVEL AWARD

DALIT BAHUJAN RESOURCE CENTRE (DBRC)

PALNADU

In recognition of commendable work done towards Swachhata activities under Swarna Andhra - Swachha Andhra Initiatives (SASA)

Award Category

BEST SWACHHATA NGOs

Date: 06 October 2025

Sri. Nara Chandrababu Naidu
Hon'ble Chief Minister
Government of Andhra Pradesh

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన **"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర"** కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనపరచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు రాష్ట్ర ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు నాయుడు** గారి చేతుల మీదుగా అక్టోబర్ 6వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డుల్ని ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయిలో 21 కేటగిరీల్లో 69 అవార్డులను అందజేశారు. రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఎన్జీవో గా డిబిఆర్సిని ఎంపిక చేశారు.

డిబిఆర్సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరి **అల్లడి దేవకుమార్** నాయకత్వంలో డిప్యూటి డైరక్టర్లు **చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి** బృందం ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమానికి **స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి** పట్టాభిరామ్ అధ్యక్షత వహించారు.

ఏ కారణం లేకుండా నిన్ను ఇతరులు విమర్శిస్తున్నారంటే ..నీవు చేస్తున్న పనిలో విజయం సాధించబోతున్నావన్నమాటే. అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్










# DBRC
# ఎక్స్‌పో-2025
## ను ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు

**అణగారిన** కులాల సాధికారత కొరకు కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆయా వర్గాల జీవన స్థితిగతులు, వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు డిబిఆర్‌సి 2025లో చేసిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలపై గుంటూరు గోరంట్లలోని 'డి స్క్వేర్' కన్వెన్షన్ హాలు నందు డిసెంబర్ 21వ తేదీన ఏర్పాటు చేసిన ఎక్స్‌పో-2025ను మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బహుజనుల జీవితాల్లో మార్పుకోసం డిబిఆర్‌సి చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రూపొందించిన పి-4 కార్యక్రమంలో డిబిఆర్‌సి పాల్గొనడం ద్వారా ఆయా వర్గాలకు మేలు కలిగే అవకాశం ఉంటుందని వివరించారు. చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఎన్జీఓ అవార్డు సాధించిన డిబిఆర్‌సి మరిన్ని పురస్కారాలు భవిష్యత్తులో సాధించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

డిబిఆర్‌సి సంస్థ డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8 జిల్లాల్లో 2 లక్షల కుటుంబాలతో తమ సంస్థ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నదని వివరించారు.

**ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త గంగాదేవి, డిబిఆర్‌సి సంస్థ డిప్యూటి డైరక్టర్స్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, శ్రీమతి నాగలక్ష్మి, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, డిబిఆర్‌సి ప్రతినిధులు జామి రమాదేవి, మల్లెల చిన్నప్ప, నిఖిల పాల్గొన్నారు.**















# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**– అల్లడి దేవకుమార్,** రాష్ట్ర కన్వీనర్, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్




**ఒంగోలు:** ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎస్.ఓ.పిని క్షుణ్ణంగా అర్థం చేసుకొని దళిత గిరిజన సంఘాల నాయకులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ దేవకుమార్ అన్నారు. 26.8.2025న ప్రకాశం జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సమావేశం జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ సిటిజన్ ఆడిట్ నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచారాల నివారణ చట్టం–1989లో వచ్చిందన్నారు.

యానాది హక్కుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రైబల్ సబ్‌ప్లాన్ బడ్జెట్‌లో యానాదుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా ఛైర్మన్ గురజాల రాజేశ్వరరావు, కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర సమితి జిల్లా కార్యదర్శి కె. రఘురాం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి, పౌర సమాజ నాయకులు గుమ్మళ్ళ నరసింహారావు, మాజీ డిప్యూటి కలెక్టర్ పేరయ్య, జైభీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు యోబు, ఏలియా బిల్లా శరత్, యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, జిల్లా లోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం కొరకు రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. *

## ఉప ప్రణాళిక నిధులు దళిత గిరిజనుల ప్రత్యక్ష అభివృద్ధికి వినియోగించాలి – అల్లడి దేవకుమార్




**బాపట్ల జిల్లా:** బాపట్ల జిల్లాలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశాన్ని ఆగస్టు 29న నిర్వహించడం జరిగింది. బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ భగవాన్‌దాస్ అధ్యక్షత వహించారు.ప్రధాన వక్తగా పాల్గొన్న అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ రక్షణ మరియు అభివృద్ధి కోసం రూపొందించ బడిన అత్యాచారాల నిరోధక చట్టం, సబ్‌ప్లాన్ చట్టాలు సమర్థవంతంగా అమలు జరిగేవిధంగా పర్యవేక్షించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యాతం మోజెస్‌రాజు, న్యాయవాది దగ్గుమల్ల కిరణ్ కుమార్, డిబిఆర్‌సి రాష్ట్ర కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ రాము, గుదే రాజారావు, కంచర్ల చిట్టిబాబు, కోలాశరత్, కాగిత కోటేశ్వరరావు, నరసింహులు, పి. ప్రసాద్, టి. శంకర్ ప్రసాద్, ఎం. ప్రభాకర్‌రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. *




# సబ్‌ప్లాన్ నిధులతో అమలు చేస్తున్న కార్యక్రమాలను నాయకులు అర్థం చేసుకోవాలి

**– అల్లడి దేవకుమార్**

**ఏలూరు:** ఏలూరు ఎన్.ఆర్. పేట, లేడీస్ క్లబ్‌లో 25.8.2025 న ఏలూరు జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్, అధ్యక్షులుగా రేవులగడ్డ మణిసింగ్ వ్యవహరించారు.

జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచార నిరోధక చట్టం మరియు ఎస్సీ, ఎస్టీల ఉపప్రణాళిక అమలు మరియు సమస్యలు సవాళ్లపై సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమంలో న్యాయవాది కె. డానియల్ గారు, రాష్ట్ర ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత, మేతర అజయ్‌బాబు, పెరికె ప్రసాదు, అబ్రహాం మాస్టర్, వాసే జైపాల్, ఇ. విజయ్, ఇ. ఝాన్సీ, గోపి, మధు మరియు డిబిఆర్‌సి కోఆర్డినేటర్‌లు బలే సురేష్, గోసాల ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు. ✱

# నిధులు సకాలంలో ఖర్చు చేయాలి

**– ఎం. హేమలత**
రాష్ట్ర కోఆర్డినేటర్




**నరసరావుపేట,** ప్రకాష్‌నగర్‌లో 30.8.2025న 4వ తరగతి ఉద్యోగుల భవన్‌లో దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా సమావేశం పల్నాడు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది.

**దేవకుమార్ మాట్లాడుతూ** రక్షణ మరియు అభివృద్ధి కోసం రూపొందించబడిన అత్యాచారాల నిరోధక చట్టం, సబ్‌ప్లాన్ చట్టాలు ప్రామాణిక నిబంధనావళిని పూర్తిగా అర్థం చేసుకొని పనిచేయాలని అన్నారు. డిబిఆర్‌సి సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత మాట్లాడుతూ ఫీజు రిఇంబర్స్‌మెంట్ సకాలంలో విడుదల కాకపోవడం వలన దళిత గిరిజన విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రముఖ న్యాయవాదులు మల్లెల అశోక్, డిబిఆర్‌సి సభ్యులు తోకల సాంబయ్య, గడ్డిపర్తి కోటిరత్నం, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ✱


ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు-ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ఎస్.ఒ.పి.పై అవగాహన పెంపొందించుకోవాలి

**- కొరివి వినయకుమార్,** దళిత బహుజనఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు




**గుంటూరు:** గుంటూరు అరండల్‌పేట లోని రైల్వే ఎంప్లాయిస్ భవన్‌లో 22.8.2025న జరిగిన బడ్జెట్‌వాచ్ సమావేశం జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్.ఒ.పిని క్షుణ్ణంగా అర్ధం చేసుకొని దళిత గిరిజన నాయకులు పనిచేయాలని **దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వినయకుమార్** అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా దళిత గిరిజన నివాస ప్రాంతాలు, కుటుంబాలు అభివృద్ధి చెందడానికి అవకాశాలున్నాయని అన్నారు.

షెడ్యూల్ కులాలు షెడ్యూలు తెగల అత్యాచారాల నివారణ చట్టం 1989 లో వచ్చిందని, చట్టంలోని నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అణగారిన వర్గాలపై రోజుకు సగటున 7 అత్యాచారాలు నమోదౌతున్నాయని, ప్రతి వారానికి 4 అత్యాచారాలు, ప్రతి నెలా 5 హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. 2023వ సంవత్సరంలో నమోదైన కేసుల సంఖ్య 12.6 శాతానికి తగ్గినప్పటికీ షెడ్యూలు కులాలపై జరిగిన హత్యల సంఖ్య 2022తో పోలిస్తే యదావిధిగానే ఉన్నాయన్నారు.

**ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనరు అల్లడి దేవకుమార్, న్యాయవాదులు డిస్ట్రిక్ట్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొడ్డు కోటేశ్వరరావు, దళిత గిరిజన గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా అధ్యక్షుడు చంద్రనాయక్, ప్రముఖ న్యాయవాది సంకూరి రాజారావు, కె.సి. బసవయ్య, బచ్‌పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతిరావు, డిబిఆర్‌సి రాష్ట్ర కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్లు కూరపాటి నిర్మల, వద్దే రవితేజ, పెరుమాళ్ళ రజిని తదితర దళిత ప్రతినిధులు పాల్గొన్నారు.** ✸




# ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులకు సి.సి.ఆర్.సి. కార్డులపై అవగాహనా యాత్ర

**రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సాధికారత కొరకు పనిచేస్తున్న డిబిఆర్‌సి దళిత, గిరిజన కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులపై అవగాహనా కార్యక్రమాలను రాష్ట్రం లోని 5 జిల్లాల్లో నిర్వహించింది.**

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మంది కౌలు రైతులున్నారు. రాష్ట్రం లోని సాగు భూమిలో 50 శాతం పైగా సాగు చేస్తున్నది కౌలు రైతులే. పంట పండించేది, పెట్టుబడి పెట్టేది, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయేది, చివరకు వ్యవసాయంలో నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నది కౌలు రైతులే. వీరిలో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుల కష్టాలు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేని పరిస్థితి. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూస్తున్న నేపథ్యంలో వారికి సిసిఆర్‌సి కార్డులను ఇప్పించే విధంగా భూస్వాములకు, కౌలు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో మండల తహశీల్దార్లు, అగ్రికల్చర్ అధికారులు, సచివాలయ సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

కేవలం 11 నెలలకు సంబంధించి కౌలు ఒప్పంద పత్రాలపై భూ యజమాని సంతకం చేస్తేనే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్‌సి కార్డులు) ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ చాలామంది భూ యజమానులు కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు వచ్చేందుకు సహకరించలేదు. చాలా తక్కువ మంది, అంటే సుమారు 3 నుండి 5% కౌలు రైతులు మాత్రమే కౌలు కార్డులు పొందినట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఇచ్చే ఇన్‌పుట్స్ సబ్సిడీ గానీ, పంటల బీమా పరిహారం కానీ కౌలు రైతులకు దక్కక చాలామంది కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి భూ యజమాని, ప్రభుత్వం పై ఉందని, అందుకు అవసరమైన ప్రచారాన్ని అన్ని గ్రామాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నిర్వహించింది.

బ్యాంకర్లు ఒక సర్వే నెంబరుపై ఒకరికి మాత్రమే పంట రుణం ఇవ్వాలని నిబంధన ఉందని, అదే సర్వే నెంబర్‌పై మరొకరికి కౌలు రైతుకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్న నేపథ్యంలో భూ యజమానులకు ఇస్తున్న పంట రుణాలను పంటేతర రుణాలుగా మార్చి, పంట రుణాలు మాత్రం వాస్తవ సాగుదారులు అయిన కౌలు రైతులకు ఇచ్చేలా నిబంధనలు మార్చాలని కౌలు రైతులు కోరుతున్నారు.

**గుంటూరు జిల్లా:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు జిల్లా ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పొందాలని, కౌలు రైతులు, భూ యజమానులు ఎవరూ నష్టపోకుండా ఎవరైతే పొలాలు కౌలుకు సాగు చేస్తున్నారో వారు గ్రామ సచివాలయంలోనే విఆర్‌ఓను కలిసి సిసిఆర్‌సి కార్డులకు అప్లై చేసుకోవడం వల్ల ఆ కార్డు పొందిన వారికి పంట వేసినప్పుడు వర్షాల కారణంగా కానీ, ఏదైనా విపత్తుల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థిక సహాయం అందిస్తుందని తెలియజేశారు. ప్రతి కౌలు రైతు కౌలు చేసి నష్టపోకూడదని తెలియజేశారు. ✱



జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

## జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలు


| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాల సంఖ్య | గ్రామాల సంఖ్య | ఇచ్చిన వినతి పత్రాల సంఖ్య | సిసిఆర్‌సి కోసం దరఖాస్తు చేసిన వారి సంఖ్య | పాల్గొన్న ప్రభుత్వ అధికారుల సంఖ్య | పాల్గొన్న రైతుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఏలూరు | 6 | 15 | 16 | 160 | 52 | 1780 |
| 2. | గుంటూరు | 2 | 6 | 6 | 60 | 38 | 550 |
| 3. | బాపట్ల | 4 | 7 | 7 | 52 | 26 | 1350 |
| 4. | పల్నాడు | 4 | 15 | 11 | 110 | 26 | 1100 |
| 5. | ప్రకాశం | 4 | 17 | 7 | 61 | 32 | 1480 |
| మొత్తం | 5 | 20 | 60 | 47 | 443 | 174 | 6260 |



ముండ్లమూరు

**ప్రకాశం జిల్లా:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తాళ్ళూరు మండలంలో కౌలు రైతుల ప్రచారోద్యమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజన్ అధికారి కె. లక్ష్మీ ప్రసన్న మరియు మండల తహశీల్దార్ ఈ ప్రచార కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఆర్డీఓకు వివరించడం జరిగింది. ప్రతి కౌలు రైతుకు పంటసాగుదారు కార్డును జారీచేసి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతీ రెవెన్యూ గ్రామంలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ తెలియజేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి కె. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పంటసాగుదారుల కార్డుదారులు అందరికీ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో క్రాప్‌లోన్‌లు మంజూరు చేయడం, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించడం, వివిధ రుణ సంస్థల నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన కల్పించాలని తెలియజేశారు. *

---



రాజుపాలెం

**పల్నాడు జిల్లా:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో పంట సాగుదారుల చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గడ్డిపర్తి కోటిరత్నం అధ్యక్షత వహించడం జరిగింది. కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన సిసిఆర్‌సి కార్డులపై ఆటో ప్రచారం నిర్వహించారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ జానీభాషా, మండల రెవెన్యూ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో 32 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారని, వారికి అవసరమైన సేవలను సిసిఆర్‌సి కార్డుల ద్వారా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన బ్యాంకులలో సైతం రుణాలు పొందేందుకు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు కార్డులు దోహదపడతాయన్నారు. *


తోటవారిపాలెం, చీరాల మండలం

**బాపట్ల జిల్లా:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగుదారుల చట్టంపై ప్రచార కార్యక్రమాన్ని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్‌నాయుడు ప్రారంభించారు. చీరాల, వేటపాలెం మండలాల్లో జరిగిన ఈ కార్యక్రమం సిసిఆర్‌సి పైన కౌలు రైతులకు అవగాహన కల్పించి, ఈ చట్టంపై భూ యజమానులకు ఉన్న అపోహలను తొలగించుటకు దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు ధృవపత్రాలు పొంది ప్రభుత్వం ద్వారా, బ్యాంకుల ద్వారా చేకూరే ప్రయోజనాలను వినియోగించుకోవాలని, భూ యజమానులు నిశ్చింతగా కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డు పొందేందుకు సహకారం అందించాలని, భూ యజమానికి భమిపై ఉన్న హక్కుకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని తెలిపారు. బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ భగవాన్‌దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో 75 శాతం ఉంటే 3 వంతులు కౌలు రైతులే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ⁕



# డిబిఆర్‌సి-మెప్మా భాగస్వామ్య ఒప్పందం

## పట్టణ అసంఘటిత రంగ కార్మికుల జీవనోపాధి బలోపేతం:

2025 ఆగస్టు 25న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) మధ్య అవగాహన ఒప్పందం (ఎమ్ఒయు) కుదిరింది. మెప్మా డైరక్టర్ శ్రీ తేజ్‌భరత్ ఐఎఎస్., ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్.

ఈ భాగస్వామ్యం పట్టణ ప్రాంతాల్లో వ్యర్థ సేకరణ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, హెయిర్ పిక్కర్స్‌తో పాటు ఇతర అసంఘటిత రంగ కార్మికులకు జీవనోపాధి భద్రత, గౌరవప్రదమైన పని పరిస్థితులు మరియు సామాజిక రక్షణను అందించడంపై దృష్టి సారిస్తుంది.

## కీలక కార్యక్రమాలు:

- జీవనోపాధి బలోపేతం, సామర్థ్యాభివృద్ధి, వృత్తి సంబంధిత ఆరోగ్యం & భద్రతా శిక్షణలు–
- **డిజిటల్ అక్షరాస్యత:** మొబైల్ ఫోన్ వినియోగం, డిజిటల్ చెల్లింపులు, ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు
- **ఆర్థిక అక్షరాస్యత:** బ్యాంకింగ్, పొదుపు, రుణ నిర్వహణ, కుటుంబ ఆర్థిక ప్రణాళిక
- రాష్ట్ర & కేంద్ర సామాజిక భద్రతా పథకాలు (ఆరోగ్య బీమా, పెన్షన్లు, గృహ పథకాలు మొ॥) కు నమోదు, డాక్యుమెంటేషన్‌లో సహకారం.

పట్టణ స్థానిక సంస్థలు (యుఎల్‌బిఎస్), మెప్మా ఫీల్డ్ సిబ్బంది మరియు కమ్యూనిటీ సంఘాలతో సమన్వయంతో ఈ కార్యక్రమాలను అమలు చేయనున్నాం. డిబిఆర్‌సి యొక్క క్షేత్రస్థాయి అనుభవం మరియు మెప్మా యొక్క సంస్థాగత బలం కలిసి, ఈ భాగస్వామ్యం మరింత సమర్థవంతంగా, విస్తృతంగా పనిచేస్తుంది.

**ఈ ఒప్పందం పట్టణ అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం మరియు గౌరవప్రదమైన జీవనోపాధుల సాధనలో ముఖ్యమైన అడుగు వేస్తుంది.** ⁕



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై

## జిల్లా సదస్సులు

# యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**- శ్రీ టి. అశోక్ కుమార్,** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోగ్రాం మేనేజర్



**గుంటూరు** అరండల్‌పేట లోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భవన్ నందు యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ పల్నాడు గుంటూరు జిల్లాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. **యువత తమ ఆసక్తిగల రంగాలలో నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడంపై దృష్టి సారించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ టి. అశోక్ కుమార్ అన్నారు.** ఆయన మాట్లాడుతూ నాబార్డ్, ఎక్స్లుర్ట్, స్కిల్స్‌లలో తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోవాలని వారికి అవగాహన కల్పించారు.

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరక్టర్ అల్లడి దేవకుమార్** మాట్లాడుతూ యువత వ్యక్తిగత క్రమశిక్షణ, నిరంతర విద్యార్థిలా నేర్చుకునే విధానం, ప్లానింగ్, ఆచరణ, క్రమశిక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, లక్ష్యం, చదవడం, రాయడం, మాట్లాడడం, మార్కెటింగ్ చేయడం, ఎదుటివారిని మెప్పించడం యువత నేర్చుకోవాలని ఆ దిశగా ఎప్పుడైతే యువకులు అలవర్చుకుంటారో వారి భవిష్యత్తు బంగారు బాటలుగా మారుతుందని ఈ లక్షణాలు కూడా ప్రస్తుత యువత నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ శాఖ సూపరింటెండెంట్ నాగరాణి, మెప్మా ఎల్.ఈ.ఎల్.హెచ్. జయకుమార్, డిబిఆర్‌సి కోఆర్డినేటర్లు కూరపాటి నిర్మల, సిటీ కోఆర్డినేటర్ రవితేజ, వివిధ ప్రాంతాల నుండి 50 మంది చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. *

# యువతకు చేతి వృత్తుల వల్ల ఉపాధి అవకాశం




**పల్నాడు:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నరసరావుపేట బరంపేటలో ఉన్న షాదిఖానా మీటింగ్ హాల్ నందు యువతకు ఉపాధి, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి పై అవగాహన సదస్సు డిబిఆర్‌సి పల్నాడు, గుంటూరు జిల్లాలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. చదువుకొని నిరుద్యోగుల ుగా ఉన్నటువంటి యువతీ యువకులు చేతివృత్తులు ఆధారంగా అభివృద్ధిని సాధించవచ్చని పల్నాడు జిల్లా డైరక్టర్ ఎస్. నీలోఫర్ అన్నారు. నీలోఫర్ మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న యువకులు కంప్యూటర్ నెట్‌వర్కింగ్, డెస్క్‌టాప్ పబ్లిషింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, హౌస్ వైరింగ్, 20 రకాల చేతి వృత్తులు ఆధారంగా ఆదాయం పొందడానికి అవకాశం ఉందని వివరించారు. 20 రకాల కోర్సుల ను యూనియన్ బ్యాంకు ద్వారా కోర్సును బట్టి 30 రోజులు, 45 రోజులు, 15 రోజులు, పది రోజుల కోర్సులకు ప్రభుత్వం తరపున భోజనం ఏర్పాటుచేసి ఉచిత శిక్షణ ఇస్తోందని నీలోఫర్ గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా డిపిఎం వీరస్వామి, డిఆర్డిఏ ఏపీఎం. భరత్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్లు సాంబయ్య తోకల, కోటిరత్నం గడ్డిపర్తి మరియు వివిధ ప్రాంతాల నుండి యువతీ, యువకులు, నిరుద్యోగులు 50 మంది పాల్గొన్నారు. *




# యువత తమ లక్ష్యాలు సాధించే దిశగా పరిశ్రమించాలి

**ఏలూరు:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏలూరు లోని ఎన్ఆర్ పేట, లేడీస్ క్లబ్ నందు కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, అవకాశాలపై జిల్లా సదస్సు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సెట్‌వెల్ సిఇఒ కె. ప్రభాకర్ గారు మాట్లాడుతూ యువతలో అపారమైన నైపుణ్యం ఉంటుందని వాటిని ఉపయోగించుకొని అభివృద్ధిలోకి రావాలని, చెడు మార్గాలను వదిలి జీవితంలో లక్ష్యం ఏర్పరుచుకొని వాటిని సాధించే దిశగా శ్రమించాలని అన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యం, ప్రవర్తన ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసు నుండి ఇ.ఒ.వి. వరలక్ష్మి మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరూ ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 44,000 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వీరు మాత్రమే జాబ్ మేళాలో అర్హులని, యువత సోమరితనం వదిలి కష్టపడేతత్వం పెంచుకోవాలని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ఫ్యాకల్టీ జి. ప్రేమజ్యోతి, యూనియన్ బ్యాంక్ గ్రామీణ సంస్థ ఫ్యాకల్టీ డి. శిరోమణి, ఎస్ఎఫ్ఐ ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ బి. మనోజ్, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు గోసాల ఝాన్సీరాణి, బలే సురేష్, పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు మండలాల నుండి యువతీ, యువకులు పాల్గొన్నారు. ✱

# నైపుణ్యం ఉన్నవారికి పెరుగుతున్న ఉద్యోగ-ఉపాధి అవకాశాలు

**బాపట్ల: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యా భివృద్ధి అవకాశాలపై జిల్లా సదస్సు స్థానిక ఎస్ఎంపి అగ్రహారం నందుగల పుచ్చలపల్లి సుందరయ్య మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పేదరిక నిర్మూల న సంస్థ ప్రాజక్టు డైరెక్టర్ డి. ఆనంద్ సత్యపాల్ పాల్గొన్నారు.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు సంప్రదాయ రంగాలకు మాత్రమే పరిమితం అయి లేవని, నైపుణ్యాలు పెంచుకుంటే యువత దేశ-విదేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలు పొందగలరని పిలుపునిచ్చారు. అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చింతల రవి కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ విభాగం ద్వారా నియోజకవర్గ కేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలు టైలరింగ్, డేటాఎంట్రీ వంటి విభాగాలలో




నిర్వహిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలోనూ జాబ్ మేళాలు నిర్వహిస్తూ వివిధ కంపెనీలలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. సుమధురవాణి రెడ్‌క్రాస్ ప్రతినిధి నారాయణ భట్టు, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ నూతల పాటి శ్రీలత, యువతీ, యువకులు పాల్గొన్నారు. ✱


స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం- ఇవే నిజమైన ప్రజాస్వామ్య పునాదులు - డా॥ బి. ఆర్. అంబేద్కర్

## విశాఖపట్నం జిల్లా

# మద్యపానం మరియు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం




**విశాఖపట్నం** జిల్లాలో మద్యపానం మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతమైన ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఎ.ఎస్.ఆర్. కాలనీ, కంచరపాలెం, గిరిజా కాలనీ, ఏకలవ్య కాలనీ, చిన్న ముషినివాడ, ఎస్టీ కాలనీ, వర్మ కాలనీ, వడ్లపూడి, రాజేంద్రనగర్, ప్రియదర్శిని కాలనీలలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి నుంచి బయటపడే మార్గాలు మరియు యువత భవిష్యత్తు రక్షణపై ప్రజలకు లోతైన అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, పోలీసులు, స్థానిక కమ్యూనిటీ నాయకులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ– మద్యపానం మరియు మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ సౌఖ్యాన్ని, ఆర్థిక స్థితిని, సామాజిక సంబంధాలను కూడా దెబ్బతీస్తుందని వివరించారు. మత్తు ప్రభావంలో యువత నేరాలకు పాల్పడడం, చదువుపై ఆసక్తి కోల్పోవడం, కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలతో సత్సంబంధాలు కొనసాగించడం, వారికి సానుకూల మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా మత్తు వ్యసనాల బారిన పడకుండా నివారించవచ్చని చెప్పారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మత్తు వ్యసనాలపై అవగాహన పెరిగి, ఆరోగ్యవంతమైన, మత్తు రహిత సమాజ నిర్మాణం దిశగా ఒక సానుకూల వాతావరణం ఏర్పడింది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరుకోవాలని, నిరంతరంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం పెరిగి, భవిష్యత్తు సుస్థిరంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. *

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు




**దళిత** బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని విశాఖ జిల్లా ఎన్.ఎ.డి. గాజువాక, మద్దిలపాలెం జోన్‌లలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు వేస్ట్ పిక్కర్ల కమ్యూనిటీలలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. అదేవిధంగా ఆర్.కె. బీచ్ లోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది.

గత కొంత కాలంగా డిబిఆర్‌సి ఈ ప్రాంతాలలోని వేస్ట్ పిక్కర్ల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం, ఆరోగ్యం–మంచి అలవాట్లు, వ్యక్తిగత మరియు

పరిసరాల శుభ్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించింది.

కమ్యూనిలలో నివసించే కుటుంబాలు ప్రతిరోజూ వ్యర్థాల సేకరణలో పాల్గొన్నప్పటికీ, స్వీయ ఆరోగ్యం మరియు పరిసరాల శుభ్రతపై సమాచారం, జాగ్రత్తలు గురించి వారికి ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కాలనీల్లో పరిశుభ్రత, హైజీన్ ప్రాక్టీస్, వ్యర్థాల వర్గీకరణ, కమ్యూనిటీ ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై చర్చ జరిపి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది.

పిల్లలు, మహిళలు, యువత ర్యాలీలలో పాల్గొని **"పర్యావరణ రక్షణ–మన అందరి బాధ్యత"** అనే సందేశాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ గోవింద గారు, జివిఎంసి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కమ్యూనిటీ సభ్యులు, డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ నిఖిల, సిటీ కోఆర్డినేటర్లు అజయ్, గురునాథ్, ధనలక్ష్మి మరియు టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ✱

# వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి కార్యక్రమం



**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో వేస్ట్ పిక్కర్ల కమ్యూనిటీ, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులతో ముఖాముఖి సమావేశం నిర్వహించ బడింది.**

ఎస్.ఎస్.సి. ఫైనాన్స్ లిటరసీ టీమ్ వివిధ ప్రభుత్వ పథకాలను కమ్యూనిటీకి అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం ఏపిడీ పుణ్యవతి గారు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రస్తుతం అందుతున్న లోన్లు, ముద్ర లోన్లు, చిన్న చిన్న వ్యాపారాల గురించి వివరించారు.

విశాఖపట్నం వేస్ట్ పిక్కర్స్ కమ్యూనిటీ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ డిబిఆర్‌సితో కమ్యూనిటీకి ఉన్న సంబంధం చాలా పాతదని, కరోనా సమయంలో వీరు అందించిన సహాయం మరువలేనిదన్నారు. ఇప్పుడు కూడా కమ్యూనిటీ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అందరూ సహకరించి డిబిఆర్‌సి తో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఏపిడి చిరంజీవి గారు మాట్లాడుతూ, డిబిఆర్‌సి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విశ్వాసం, ఆదరణ పొందిందని అన్నారు. ఎవరైనా సహాయం కావాలనుకున్నప్పుడు వెంటనే సంప్రదించాలని సూచించారు.

టిడిపి నాయకుడు వై. తిరుమలరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందన్నారు. వైటీఆర్ ఫౌండేషన్ తరఫున కమ్యూనిటీ పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. విద్య, హక్కుల సాధన వంటి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమం ముగింపులో కమ్యూనిటీ సభ్యులకు వివిధ జీవనోపాధి సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.

ఈ ముఖాముఖి సదస్సు ద్వారా కమ్యూనిటీ–ప్రభుత్వం–రాజకీయ నాయకుల మధ్య అనుసంధానం బలపడింది. వేస్ట్ పిక్కర్ల జీవనోపాధి మరియు సామాజిక–ఆర్థిక అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, డిబిఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. ✱

# "బాలల హక్కుల వారోత్సవాలు"



**డిబిఆర్‌సి** ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా నడుపూర్ హైస్కూల్, ఎస్టీ కాలనీ, చిన్న ముషినవాడ, గిరిజా కాలనీ, ఆంజనేయులు నగర్, ఏఎస్ఆర్ కాలనీ-1&2, కంచరపాలెం, ఏకలవ్య కాలనీ, ప్రియదర్శినీ కాలనీ మరియు వడలపూడి ప్రాంతాలలో **"బాలల హక్కుల వారోత్సవాలు"** ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం పిల్లలు, యువత, తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సభ్యులకు బాలల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల కార్మికం మరియు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించడం, ర్యాలీ చేయడం జరిగింది.

నాడుపూర్ హైస్కూల్‌లో మాదకద్రవ్యాలు మరియు మద్యపానం దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి విద్యార్థులకు నో డ్రగ్స్-నో ఆల్కహాల్ ప్రమాణం చేయించడం జరిగింది. బాలల విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు పాల్గొనే హక్కు వంటి ప్రధాన బాలల హక్కులపై చర్చించాము. బాల కార్మికులు మరియు బాల్య వివాహాలు పిల్లల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.

ఎఎస్ఆర్ కాలనీ, చిన్న ముషినవాడ, ఆంజనేయులు నగర్, కంచరపాలెం, ఏకలవ్య కాలనీ, గిరిజా కాలనీ, ప్రియదర్శి కాలనీ మరియు వడలమూడి ప్రాంతాలలో పిల్లలతో కలిసి బాలల వారోత్సవాలకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించారు. గేమ్స్, గ్రూప్ ఇంటరాక్షన్, అవగాహన చర్చలు ఏర్పాటుచేసి పిల్లలకు హక్కుల్లో స్పష్టమైన అవగాహన కల్పించడం, బహుమతుల్ని అందజేసి ప్రోత్సహించారు. అన్ని ప్రాంతాల్లో పిల్లలకు బాలల హక్కులపై అవగాహన కల్పించడంతోపాటు యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, లక్ష్య సాధన, బాధ్యతాయుత పౌరసత్వం మరియు సమాజాభివృద్ధిలో వారి పాత్రపై చర్చించారు.

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించబడిన బాలల హక్కుల వారోత్సవాల వల్ల కమ్యూనిటీలో సానుకూల మార్పును తీసుకురావడానికి, పిల్లలు తమ హక్కులు మరియు విద్య ప్రాధాన్యతపై అవగాహన పొందగా, యువత, తల్లిదండ్రులు మాదకద్రవ్యాలు, మద్యపానం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన పొందారు. *

# విశాఖపట్నం జిల్లా ఎన్జీవో ఫోరం సమావేశం

**విశాఖ** ఎన్జీవో ఫోరం గత సంవత్సరంలో నిర్వహించిన విభిన్న కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాప్‌లలో డిబిఆర్‌సి పాల్గొన్నది. ఫోరం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ, కమ్యూనిటీల అభివృద్ధి కోసం తన సేవల ను విస్తరించింది.

ఫోరా సమావేశాల్లో ఎన్జీవోల స్థిరత్వం, సిఎస్ఆర్ భాగస్వామ్యం, నిధుల సమీకరణ, జవాబుదారీతనం, ఐటి రిటర్న్‌లలో జరిగిన చర్చలలో చురుగ్గా పాల్గొనడం, నేర్చుకున్న విషయాలను తమ కమ్యూనిటీకి సంబంధించిన కార్యకలాపాల్లో అమలు చేయడం జరిగింది.



సిడబ్ల్యుసి సభ్యులు పాల్గొన్న సెషన్‌లలో బాలల హక్కులు, ఎన్జీవోలు నడపడానికి పాటించాల్సిన విధివిధానాలు, రక్షణ చర్యల గురించి చర్చలు జరిగాయి. డిబిఆర్‌సి ఈ సమావేశాల్లో పాల్గొని తమ ఫీల్డ్ టీమ్‌తో సమాచారాన్ని పంచుకుంది.

జివిఎమ్‌సి విపత్తు నిర్వహణ విభాగం, పారిశుధ్య విభాగం నిర్వహించిన సెషన్లలో పాల్గొని పర్యావరణ, చెత్త నిర్వహణ, నీటి నిల్వల ప్రమాదాలు, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను కమ్యూనిటీలకు చేరవేయడంలో డిబిఆర్‌సి ముందుంటోంది. *

సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# వేస్ట్ పిక్కర్లకు, ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి కార్యక్రమములు






విజయవాడ

**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో హెయిర్ పిక్కర్స్ మహిళలకు జీవనపాధి సహాయ కార్యక్రమం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు.** ఈ కార్యక్రమం ద్వారా డీబీఆర్‌సి వెనుకబడిన వర్గాల మహిళలకు ఆర్థిక భద్రత కల్పించి, గౌరవం, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి అధ్యక్షత వహించారు.

**మెప్మా ప్రాజక్టు ఆఫీసర్ వెంకట నారాయణ మాట్లాడుతూ** వ్యర్థాలు సేకరించేవారు, హెయిర్ పిక్కర్స్ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారారుణాలు తీసుకొని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ "నమస్తే" రాష్ట్ర కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ** అన్ని రకాల వ్యర్థాలు సేకరించేవారు, హెయిర్ పిక్కర్స్ నమస్తే పథకం కింద తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అందుబాటులో ఉన్న పథకాలు, సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

**డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ** ఒక్కొక్కరికి రూ.8,000లు విలువైన జీవనోపాధి సహాయం 30 మంది హెయిర్ పిక్కింగ్ మహిళలకు అందించబడిందని, మొత్తం 2.5 లక్షలు వెచ్చించ బడిందని తెలిపారు.

**అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రత్నకుమారి మాట్లాడుతూ** కార్మికులు, బోస్వికార్డులు, ఈ-శ్రమ కార్డులు వంటి పథకాలను వినియోగించు కోవాలన్నారు. ఈ పథకాలు వారి భద్రత, సంక్షేమ, భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తాయని అన్నారు. లబ్ధిదారులైన హెయిర్ పిక్కర్స్ మహిళలు మాట్లాడుతూ ఈ సహాయం తమ కుటుంబ ఆర్థిక భారం తగ్గించడంలో, పిల్లల చదువులకు, గౌరవంతో జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి కోఆర్డినేటర్లు బందెల రమేష్, అనిత, ప్రవల్లిక పాల్గొన్నారు.

---

**సెప్టెంబర్ 27, 2025న గుంటూరు లోని డి-స్టెల్లర్ కన్వెన్షన్ హాలు నందు ప్రభుత్వ అధికారులకు, వేస్ట్ పిక్కర్లకు ముఖాముఖి సదస్సు జరిగింది.** సదస్సులో డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ డిబిఆర్‌సి వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లపై పనిచేస్తోందని అన్నారు. చెత్త కాగితాలు ఏరుకునేవారు, జుట్టు సేకరించి తెల్ల సామాన్లు ఇచ్చి జీవించేవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించేందుకు మూడు చక్రాల బండ్లు, ఫ్యాన్సీ, స్టీలు సామాన్లు వంటివి సొంత వ్యాపారం ప్రారంభించుటకు అందించి వీరి ఆర్థిక వృద్ధికి డిబిఆర్‌సి తోడ్పడుతోందని వివరించారు. రోజు కనీసం రూ. 20 పొదుపు చేసుకోవాలని చెప్పారు.

ప్రభుత్వ అధికారులకు, వేస్ట్ పిక్కర్లకు ముఖాముఖి సదస్సు గుంటూరు లోని డిబి ఆర్‌సు ఆఫీసులో నిర్వహించడం జరిగింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న




గుంటూరు

**ఐసిడిఎస్ పిడి శ్రీమతి ప్రసన్నగారు మాట్లాడుతూ** అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్కిల్ ట్రైనింగ్ ఇవ్వబడుతుందని అన్నారు. అదేవిధంగా గర్భిణలు, బాలింతలు, 3 సం॥ల నుండి 6 సం॥ల లోపు పిల్లలందరూ అంగన్వాడీలో తమపేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఇళ్ళలో కాన్పులు ప్రమాదకరమని తెలియజేశారు. డిబిఆర్‌సి స్టేట్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత నమస్తే స్కీము గురించి వివరించారు. ఈ స్కీములో నమోదు అయితే ఉపయోగాలు, ప్రయోజనాలు వివరించారు. విద్యార్థులకు చదువు వల్ల కలిగే ప్రయోజనాల ం వీరికి ప్రభుత్వం అందిస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల గురించిన వివరాలు తెలియజేశారు. మెప్మా అధికారి రవికాంత్ గారు మెప్మా మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లు పాల్గొన్నారు.



విద్య అనేది అణగారినవారి ఆయుధం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# రైతులకు, ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి కార్యక్రమములు




**ఏలూరు:** వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ ఎ. శైలజ సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు, రైతులకు ముఖాముఖి కార్యక్రమం స్థానిక లేడీస్‌క్లబ్‌లో జిల్లా కోఆర్డినేర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో శైలజ మాట్లాడుతూ ఈ-పంట నమోదు, ఈకేవైసీ, సబ్సిడీ విత్తనాలు, యంత్ర పరికరాలు, ప్రతి ఒక్కటీ అర్హులకు అందాలన్నారు. మత్స్యశాఖ అసిస్టెంట్ డైరక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ మత్స్యమిత్ర గ్రూప్‌లు ఏర్పాటు చేసుకొని సబ్సిడి రుణాలు పొందాలన్నారు. ఫిషర్‌మెన్ సొసైటీలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమలత, డ్వామా ఏపీఓ వీవీఎస్ రఘుబాబు మాట్లాడారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి కోఆర్డినేటర్లు బలే సురేష్, గోశాల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ⁕

---




**దర్శి:** వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించుకొని ఆధునిక పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా అన్నదాతలు లాభాలు ఆర్జించవచ్చని దర్శి కేవీకే కోఆర్డినేటర్ డా. రమేష్ అన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో దర్శి కేవీకేలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు నీటిపొదుపు, మార్కెట్ జ్ఞానం, ఇతర విధానాలను అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగమణి, కిరణ్‌కుమార్, లూకా, పలు మండలాలకు చెందిన 80 మంది రైతులు పాల్గొన్నారు. ⁕

---




**మేడికొండూరు:** విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలంటే ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి ఎన్. మోహన్‌రావు రైతులకు పిలుపునిచ్చారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ అధికారులకు జరిగిన ముఖాముఖి సదస్సు మేడికొండూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధి వ్యవసాయశాఖ ఏడీ మోహన్‌రావు మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు కౌలు రైతులు తీసుకోవాలని, వారికి కూడా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో మేడికొండూరు మండల వ్యవసాయశాఖ అధికారి లక్ష్మి, ఎంపిడిఓ డేవిడ్ ప్రభాకర్, డిబిఆర్‌సి పల్నాడు, గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్ ఎం. చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు. ⁕

---




**బాపట్ల: రైతుల అభివృద్ధికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అనేక పథకాలు అమలు చేస్తుందని సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డ్వామా పీడీ ఏ. విజయలక్ష్మి అన్నారు.** నీటి సంరక్షణ కోసం నీటి కుంటల ఏర్పాటు, అడవుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా సాగునీటి పథకం డైరక్టర్ డా. బి.వి. రమణ మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబించాలని, బిందు, తుంపర్ల సేద్యంతో నీటి వృధానుఅరికట్టడంతోపాటు ప్రతి మొక్కకూ తగు పోషకాలు అందుతాయన్నారు. పంటల మార్పిడి, నేల పరీక్షలు, ఆర్గానిక్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీఎం సురేష్, ఏపీఎంఐపి ఇంజనీర్ రవితేజ, ఏపీఓ బాబు, గిరిజన నాయకులు రాము, ఐఎల్ఎల్ ప్రతినిధి ఏ. కిరణ్‌కుమార్, చక్రవర్తి, డి. అబ్రహం, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు వి. భగవాన్‌దాస్, ఎన్. శ్రీలత, జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులు పాల్గొన్నారు. ⁕

న్యాయం అలస్యమైతే అది అన్యాయమే. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# అణగారిన కులాలు, వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ కమిటీలలో సభ్యులుగా నియమించబడిన డిబిఆర్‌సి ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు

**"పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్"గా** మల్లెల చిన్నప్పను నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికాశుక్లా ఐఎఎస్ గారు ఉత్తర్వులు జారీచేశారు.

**మెప్మా, పల్నాడు జిల్లా సామాజిక సమీకరణ-సంస్థాగత నిర్మాణం** SM & ID- "HOPE" (Holistic Opporutnity for PWD Persons with Special Abilities Empowerment) **జిల్లా కమిటి సభ్యులు"**గా మల్లెల చిన్నప్పను పల్నాడు జిల్లా మెప్మా పి.డి. సి.హెచ్. మురళికృష్ణ గారు నియమించడం జరిగింది.



**మల్లెల చిన్నప్ప**

రీజనల్ కోఆర్డినేటర్, పల్నాడు జిల్లా



**జామి రమాదేవి**

ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్

**వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నియమించిన జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ**లో సభ్యురాలిగా ఎన్టీఆర్ జిల్లా డిబిఆర్‌సి కోఆర్డినేటర్ జామి రమాదేవిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఎన్టీఆర్ జిల్లా.

**"పౌర సరఫరాల శాఖ జిల్లా విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యురాలి"గా** డిబిఆర్‌సి రాష్ట్ర కోఆర్డినేటర్ మాతంగి హేమలతను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన గుంటూరు జిల్లా కలెక్టర్ **ఎస్. నాగలక్ష్మి ఐ.ఎ.ఎస్.** గారు.



**ఎమ్. హేమలత**

రాష్ట్ర కోఆర్డినేటర్



ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం కాదు, అది జీవన విధానం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**అసంఘటిత రంగ కార్మికులకు న్యాయ సహాయం అందజేయడానికి నియమింపబడిన ప్రత్యేక సెల్‌లో సభ్యునిగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలోని ఇండియా లేబర్‌లైన్ గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ న్యాయవాది మిక్కిలి సురేష్‌బాబుని నియమిస్తూ "ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ శ్రీమతి ఎస్.వి. హిమబిందు ఉత్తర్వులు జారీ చేశారు.**



**మిక్కిలి సురేష్‌బాబు**
గుంటూరు కోఆర్డినేటర్, ఇండియా లేబర్‌లైన్



**వేము భగవాన్‌దాస్**
ఏరియా కోఆర్డినేటర్

**"ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిఘా మరియు పర్యవేక్షణ బాపట్ల జిల్లా కమిటీ సభ్యుని"గా డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ వేము భగవాన్‌దాస్‌ను నియమిస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్‌కుమార్ ఐఎఎస్., గారు** ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా భగవాన్ మాట్లాడుతూ జిల్లాలో అత్యాచారాలను నిరోధించుటకు తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.

**"ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిఘా మరియు పర్యవేక్షణ చీరా రెవిన్యూ డివిజన్ కమిటి సభ్యుని"గా** డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన **ఆర్డీఓ టి. చంద్రశేఖర్ నాయుడు గారు**



**దార్ల కోటేశ్వరరావు**
ఏరియా కోఆర్డినేటర్

# అణగారిన వర్గాలకు అందిస్తున్న సేవలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మూడు జిల్లాల్లో ప్రశంసా పత్రాలను సాధించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్



బాపట్లలో నిర్వహించిన **79**వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో **జిల్లా ఇన్ఛార్జి మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ శ్రీ జె. వెంకటమురళి, ఐ.ఎ.ఎస్., మరియు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్** చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ **వేము భగవాన్‌దాస్**



**పల్నాడు జిల్లా నర్సరావుపేటలో** నిర్వహించిన **79**వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ **శ్రీ పి. అరుణ్‌బాబు,** ఐ.ఎ.ఎస్., చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ **మల్లెల చిన్నప్ప**



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



పల్నాడు జిల్లా నర్సరావుపేటలో నిర్వహించిన **79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో** పల్నాడు జిల్లా కలెక్టర్ **శ్రీ పి. అరుణ్‌బాబు, ఐ.ఎ.ఎస్.,** చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ **తోకల సాంబయ్య**




ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ **శ్రీ జి. లక్ష్మీశ ఐ.ఎ.ఎస్.,** చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ **జామి రమాదేవి**




# అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మొంథా తుఫాను బాధితులకు అండగా డిబిఆర్‌సి

- **2500** మంది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఒక్కొక్క కుటుంబానికి రూ. **4,500/-** నగదు సహాయం
- **300** మంది వేస్ట్ పిక్కర్లకు ఒక్కొక్కరికి రూ. **6,000/-** విలువ చేసే దుప్పటి, వంట పాత్రలు, నిత్యావసరాలతో
- వేలాది మందికి జెండర్ ఆధారిత హింస, **WASH** పై అవగాహన

**మొంథా తుఫాను బాధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు చెందిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) సేవా సంస్థ అండగా నిలిచింది.**

డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో **డిబిఆర్‌సి, సి-ఎయిడ్, ద స్టార్ట్ నెట్‌వర్క్** సేవా సంస్థలతో కలిసి జిల్లాలో 2,500 మంది పేద ఎస్సీ, ఎస్టీలను ఎంపికచేసి ఒక్కొక్కరికి రూ. 4,500 చొప్పున అందిస్తున్నామన్నారు. జిల్లాలో 300 మందికి ఒక్కొక్కటి రూ. 6 వేల విలువచేసే దుప్పటి, వంటపాత్రలు, నిత్యావసరాలతో కూడిన కిట్‌లను అందస్తున్నారు. 715 మందికి రూ. 32.17 లక్షలు ఖాతాల్లో జమ చేశామన్నారు. స్థానిక పంచాయితీ వద్ద కార్మికులకు కిట్లు అందించారు. సర్పంచి గంటి సుధాకర్, శామ్యూల్ అనిల్‌కుమార్, శ్రీనివాస్ కె. వెంకటేశ్వర రావు, ప్రవీణ్ కుమార్, ఎం. హేమలత, సిబ్బంది పాల్గొన్నారు. *



అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావుకు సహాయ కార్యక్రమాలను గురించి వివరిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు





డిబిఆర్‌సి ఆధ్వర్యంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చేపట్టబోతున్న మొంథా తుఫాను సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ **బి. మహేష్‌కుమార్** ఐఎఎస్., మరియు డిఆర్‌ఓ **శ్రీమతి కె. మాధవి** లకు వివరిస్తున్న డిబిఆర్‌సి బృందం

DBRC Dalit Bahujan Resource Centre | START NETWORK | CAID








# మొంథా తుఫాన్ బాధితులకు 45 రోజుల్లో సహాయ కార్యక్రమాలు పూర్తి -

# సహకరించిన ప్రతి ఒక్కరికీ డిబిఆర్‌సి ధన్యవాదాలు







**మొంథా తుఫాను** బాధితులను ఆదుకోవడానికి డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిబిఆర్‌సి, సి ఎయిడ్ మరియు స్టార్ట్ నెట్‌వర్క్ సహకారంతో చేపట్టిన సహాయ కార్యక్రమాలు నిర్ణయించిన 45 రోజుల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం సాఫల్యానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు.

ప్రత్యేకించి ఎలర్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వై. ఎల్. జయరాజ్ గారికి, వారి ప్రతినిధులు లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేష్ గారికి, అలాగే 'పీపుల్స్ సర్వీస్ సొసైటి కార్యకర్తలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.





ముఖ్యంగా, అన్నివిధాలుగా మాకు తోడ్పాటునందించిన జిల్లా కలెక్టర్ వి. మహేష్ కుమార్, ఐ.ఎ.ఎస్., గారికి, అమలాపురం శాసనసభ్యులు ఐ. ఆనందరావు గారికి, అలాగే స్థానికంగా సంపూర్ణంగా అండగా నిలిచిన గ్రామ సర్పంచ్‌లకు మా హృదయపూర్వక ధన్యవాదములు.

అదేవిధంగా వివిధ జిల్లాల నుండి విచ్చేసి ఈ కార్యక్రమంలో భాగస్వాములైన డిబిఆర్‌సి మిత్రలందరికీ మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.





**- అల్లడి దేవకుమార్**







amazon DBRC Dalit Bahujan Resource Centre

హైదరాబాద్ లోని మూసీ వరద బాధితుల కోసం

## అమెజాన్ డొనేట్ కార్ట్ మరియు డిబిఆర్‌సి సంయుక్తంగా చేపట్టిన సహాయ కార్యక్రమాలు




మూసినది వరదల కారణంగా నిరాశ్రయులైన హైద్రాబాద్ స్లమ్స్‌లోని వేస్ట్ పిక్కర్లకు అమెజాన్ డొనేట్ కార్ట్ సహకారంతో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో 200 రేషన్ కిట్స్, 200 షెల్టర్ కిట్స్ పంపిణీ చేయడమైంది.

---

ఒంగోలు పట్టణం లోని మొంథా తుఫాను బాధితుల కోసం

## అమెజాన్ డొనేట్ కార్ట్ మరియు డిబిఆర్‌సి సంయుక్తంగా చేపట్టిన సహాయ కార్యక్రమాలు

మొంథా తుఫాను కారణంగా సంభవించిన వరదలలో మునిగిపోయిన ఒంగోలు పట్టణం తుఫాన్ నగర్ లోని 200 మందికి రేషన్ కిట్స్ పంపిణి





కాట్రేనికోన గ్రామం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

# జెండర్ ఆధారిత హింసపై అవగాహన కార్యక్రమములు



చెంచులగరువు



తానెలంక



వెంకాయమ్మతోట



కాట్రేనికోన



బోడసకుర్రు



వెంకాయమ్మతోట



ఆత్మగౌరవం లేని జీవితం, జీవితం కాదు. – డా॥ బి. ఆర్. అంబేద్కర్




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

# నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత మరియు విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమములు





# డిబిఆర్‌సి టీం వార్షిక స్పోర్ట్స్ & కల్చరల్ మీట్

డిబిఆర్‌సి వార్షిక క్రీడా మరియు సాంస్కృతిక సమ్మేళనం డిసెంబర్ 21, 22 తేదీలలో గుంటూరులో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలు, పాటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా సాగింది. విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.















# సంఘ నాయకుల శిక్షణా కార్యక్రమము

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుండి సంఘ నాయకులకు నాయకత్వ లక్షణాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్లగా డిబిఆర్‌సి ఫెలోషిప్ కోఆర్డినేటర్ ఎం. నళిని, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎం. హేమలత వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 60 మంది సంఘ నాయకులు పాల్గొన్నారు. డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కారం, నిర్ణయాధికారం, కమ్యూనికేషన్ స్కిల్స్ పలు అంశాల గురించి తెలుసు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 8 జిల్లాల నుండి క్షేత్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.



సమాన అవకాశాలు లేకుండా సమానత్వం సాధ్యం కాదు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# అణగారిన వర్గాల పిల్లల ప్రతిభకు వేదికగా బాలల మహోత్సవం-2025



**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో "బాలల మహోత్సవం-2025" కార్యక్రమం డిసెంబర్ 23న గుంటూరులోని డి-స్వేర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పిల్లల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు విద్యా ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించబడింది.**

డిబిఆర్‌సి పరిధిలోని బాలల విజ్ఞాన కేంద్రాల్లో చదువుతున్న పిల్లలు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానంగా గ్రామాలకు దూరంగా చిన్న చిన్న గుడారాల్లో నివసిస్తూ జీవనం సాగిస్తున్న వ్యర్థాలు సేకరించేవారు (వేస్ట్ పిక్కర్స్), హెయిర్ పిక్కర్స్ మరియు ఇతర సంచార జాతుల ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలు ఇందులో పాల్గొన్నారు.

మొత్తం 125 మంది పిల్లలు ఈ బాలల మహోత్సవంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లల కోసం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు మరియు పాటలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలు పరస్పరం మమేకమయ్యే అవకాశాన్ని ఈ వేడుక కల్పించింది. దీని ద్వారా పిల్లల్లో సామాజిక నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసం మరింత పెరిగాయి.

బాలల విజ్ఞాన కేంద్రాల ఉపాధ్యాయులు మరియు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. పిల్లలందరికీ నూతన వస్త్రాలను బహూకరించడం జరిగింది. ఈ వేడుక పిల్లలకు ఆనందభరితమైన వాతావరణాన్ని కల్పించింది. సమాజంలోని అతి పేద మరియు అణగారిన వర్గాల పిల్లల విద్యా అభివృద్ధి అవసరాన్ని ఈ కార్యక్రమం మరొక్కసారి గుర్తుచేసింది. డిబిఆర్‌సి నిర్వహిస్తున్న బాలల విజ్ఞాన కేంద్రాల పిల్లలు సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని కార్యక్రమం లో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా అధికారులు ప్రసంశించారు. *







# ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన(PMJJBY)

**ముఖ్య ఉద్దేశం**

PMJJBY అనేది తక్కువ ప్రీమియంతో కూడిన ప్రభుత్వ భీమా పథకం, ఏ కారణం చేతనైనా (ప్రమాదం లేదా సహజ మరణం) మరణం సంభవించినప్పుడు పేద మరియు మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు ఆర్థిక భద్రతను అందించడానికి రూపొందించబడిన ఒక సంవత్సర కాలపు జీవిత భీమా పథకం.

**ప్రధాన ప్రయోజనాలు (ప్రయోజనాలు & కవరేజ్)**

ఈ పథకం కింద, ఒక సభ్యుడు ఏ కారణం చేతనైనా (ప్రమాదం, అనారోగ్యం, సహజ మరణం మొదలైనవి) మరణిస్తే, భీమా మొత్తం అతని/ ఆమె కుటుంబానికి (నామినీకి) చెల్లించబడుతుంది. ఏదైనా కారణం చేత మరణం (ప్రమాదం లేదా సహజ మరణం) ₹2,00,000 (రెండు లక్షల రూపాయలు) ప్రీమియం వివరాలు.

**ప్రీమియం వివరాలు :**

- <u>చెల్లింపు విధానం</u>: ప్రీమియం మొత్తం ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీన లేదా ఆ తేదీకి కొద్దిగా ముందుగా మీ బ్యాంక్ ఖాతా నుండి ఆటో-డెబిట్ ద్వారా తీసివేయబడుతుంది.
- <u>పన్ను ప్రయోజనం</u>: సెక్షన్ 80C కింద పన్ను మినహాయింపు పొందే అవకాశం ఉంది.

**అర్హత ప్రమాణాలు**

- వయస్సు: 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. <u>బ్యాంక్ ఖాతా</u>: ఏదైనా జాతీయ/ప్రైవేట్ బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీసులో పొదుపు బ్యాంకు ఖాతా ఉండాలి.
- ఆటో-డెబిట్ సమ్మతి: ప్రీమియం మొత్తాన్ని ఆటో-డెబిట్ చేయడానికి మీరు బ్యాంకుకు వ్రాతపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో ముందస్తు సమ్మతి ఇవ్వాలి.
- ముఖ్య గమనిక: 50 సంవత్సరాలు నిండిన తర్వాత కూడా, ప్రీమియంను సకాలంలో చెల్లిస్తే, ఈ పథకం 55 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగుతుంది (కానీ కొత్తగా 50 సంవత్సరాలు నిండిన వారు చేరడానికి అర్హులు కారు).

**దరఖాస్తు ప్రక్రియ (ఎలా దరఖాస్తు చేయాలి)**

ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణ రాష్ట్రాల నుండి ఈ పథకంలో చేరడానికి మీరు ఈ క్రింది పద్ధతులను ఉపయోగించవచ్చు:

1. ఆఫ్‌లైన్ దరఖాస్తు ఫారమ్ పొందడం

- మీకు పొదుపు ఖాతా ఉన్న బ్యాంక్ బ్రాంచ్ లేదా పోస్ట్ ఆఫీసును సంప్రదించండి.
- పూర్తిగా నింపిన ఫారమ్‌ను, మీ ఆధార్ కార్డుతో పాటు, బ్యాంకులో లేదా పోస్ట్ ఆఫీసులో సమర్పించండి.

2. ఆన్‌లైన్ దరఖాస్తు

అనేక బ్యాంకులు తమ వినియోగదారులకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని అందిస్తున్నాయి. నెట్ బ్యాంకింగ్: మీ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.

- పునరుద్ధరణ: ఈ పాలసీని ప్రతి సంవత్సరం ఆటో-డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లించి పునరుద్ధరించుకోవాలి.

**ఈ పథకం ఎప్పుడు రద్దు అవుతుంది?**

**క్రింది పరిస్థితులలో PMJJBY కవరేజ్ రద్దు చేయబడుతుంది:**

1. వయోపరిమితి దాటినప్పుడు: పాలసీదారునికి 70 సంవత్సరాలు నిండిన తర్వాత.
2. ఖాతా మూసివేత: పాలసీకి లింక్ చేయబడిన ఖాతా మూసివేయబడినప్పుడు.
3. ప్రీమియం చెల్లించనప్పుడు: ఆటో-డెబిట్ తేదీన మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వల్ల ప్రీమియం మినహాయింపు విఫలమైనప్పుడు.
4. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఖాతాల ద్వారా భీమా పొందినప్పుడు, కేవలం ఒక పాలసీ మాత్రమే అమలులో ఉంటుంది.



మనిషి విలువ అతని కులంతో కాదు, అతని పనితో నిర్ణయించాలి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల ఆవరణలో రాష్ట్రం లోని ఎన్జీఓలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన **“వెట్టి విమోచన కొయిలూషన్”** ఆవిర్భావ సభలో లోగోను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

India LABOURLINE 1-800-833-9020 | DBRC Dalit Bahujan Resource Centre

# ‘పోక్సో’ చట్టం క్రింద బాలికలకు రక్షణ న్యాయం దిశగా డిబిఆర్‌సి చర్యలు

### ఘటన నేపథ్యం:

6వ తరగతి చదువుతున్న 12 సంవత్సరాల మైనర్ బాలికపై, ఆమెకు పరిచయమున్న 65 సంవత్సరాల వ్యక్తి ఒక సంవత్సరానికి పైగా కాలం పాటు లైంగిక దాడులకు పాల్పడ్డాడు. ఈ విషయం బయటకు చెబితే ప్రమాదకర పరిణామాలు ఉంటాయని బెదిరింపులు చేయడంతో బాలిక మౌనంగా ఉంది. 2023 నవంబర్‌లో తల్లిదండ్రులకు విషయం తెలియగానే పోలీసుల ను ఆశ్రయించారు.

### చట్టపరమైన చర్య

పోలీసులు పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం–2012 (పోక్సో చట్టం) మరియు సంబంధిత ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాలికను చైల్డ్-ఫ్రెండ్లీ విధానంలో విచారించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టబడ్డాయి. కేసు ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉంది.

### డిబిఆర్‌సి పాత్ర

డిబిఆర్‌సి, ఇండియన్ లేబర్‌లైబన్ సహకారంతో పోలీసు శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి), జిల్లా పరిపాలన మరియు న్యాయ సంస్థలతో సమన్వయం చేస్తూ చట్టపరమైన సహాయం అందించింది. బాధిత కుటుంబానికి అవసరమైన మార్గనిర్దేశం, అనుసరణ మరియు సంస్థాగత మద్దతు అందించడంలో డిబిఆర్‌సి కీలకపాత్ర పోషించింది.

### సహాయం & పరిహారం:

బాధిత బాలికకు జిల్లా యంత్రాంగం ద్వారా రూ. 25,000/– ల తక్షణ ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. అదనంగా, పోక్సో చట్టం మరియు బాధిత పరిహార పథకం కింద పూర్తి పరిహారం పొందేందుకు సబంధిత అధికారులతో నిరంతర ధైర్యాన్ని కొనసాగుతోంది. బాలికకు మానసిక పరామర్శ మరియు సామాజిక భద్రత కూడా కల్పించ బడుతోంది.

### ముఖ్య సందేశం:

ఈ సంఘటన పిల్లలపై లైంగిక నేరాల తీవ్రతను మరోసారి గుర్తు చేస్తుంది. పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయడం, సమన్వయంతో పనిచేయడం మరియు పిల్లల రక్షణపై సామూహిక బాధ్యత తీసుకోవడం అత్యంత అవసరం. *

# ప్రమాదంలో చేతివ్రేళ్ళు కోల్పోయిన కార్మికునికి నష్టపరిహారం

సక్సెస్ స్టోరీ • గంజామ్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం



**ఒరిస్సా** రాష్ట్రం గంజామ్ జిల్లా కు చెందిన బుగుడా మండలానికి చెందిన సంజయ్‌సాహు కుటుంబం ఉపాధి నిమిత్తం గుంటూరు జిల్లాకు సంవత్సరం క్రితం వలవ వచ్చారు. స్నేహితుల ద్వారా హేమంత్ ఇండస్ట్రీ (కరంమిల్) లో కూలీగా చేరడం జరిగింది.

రోజూ ఉదయం 8 గుంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేయించేవారు. ఒకరజు మిల్లులోని మెషిన్ ఆపరేటర్ సంజయ్‌సాహుని మెషిన్ దగ్గర బట్టలు కట్టమని చెప్పాడు. అతడు అలా చేస్తుండగా ఆపరేట్ ఎలాంటి సమాచారం లేకుండా మెషిన్ ఆన్ చేశాడు. మెషిన్ అతడి కుడిచేతి మూడు వేళ్ళను కోసేసింది.

తోటి కార్మికులు ఈ ఘటన గురించి యజమాని హేమంత్‌కి తెలియజేసి ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ డాక్టర్లు దెబ్బతిన్న మూడు వేళ్ళను తొలగించాలని చెప్పారు. యజమాని 40,000 రూపాయల ఆసుపత్రి ఖర్చును మాత్రమే భరించాడు. కానీ ప్రమాదానికి సంబంధించి ఎటువంటి పరిహారమూ రాలేదు.

సంజయ్ సాహు ప్రమాద వివరాలను తన స్నేహితుడి ద్వారా ఇండియా లేబర్‌లైన్ టోల్-ఫ్రీ నంబరు ద్వారా సంప్రదించాడు. అక్కడ పనిచేస్తున్న గుజరాత్ దిశా మేడమ్ గారికి విషయాన్ని వివరించగా నష్టపరిహారం వచ్చేలా సహాయం చేస్తానని సంజయ్‌సాహుకు హామీ ఇచ్చారు ఈ ఘటన గుంటూరులో జరిగినందున, కేసును గుంటూరులో పనిచేస్తున్న ఇండియా లేబర్‌లైన్ ఫీల్డ్ మొబిలైజర్ సురేష్‌కి ఫార్వర్డ్ చేయడం జరిగింది.

ఇండియా లేబర్‌లైన్ ప్రతినిధి సురేష్ వెంటనే సంజయ్‌సాహు పనిచేసిన మిల్లుకు వెళ్ళి యజమానితో మాట్లాడగా అతడు నష్టపరిహారం చెల్లించేందుకు నిరాకరించాడు. తరువాత ఈ ఘటన స్థానిక మీడియా, సోషల్ మీడియాలోనూ వైరల్ అయింది.

నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళగా అక్కడి సిఐ వంశీధర్ స్పందించలేదు. మరుసటి రోజు ఈ ఘటనను పిటిషన్ రూపంలో రాసి కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌కి సమర్పించడం జరిగింది. ఈ ఘటన గురించి సిఎమ్ ఆఫీసు, ఎస్‌పి ఆఫీసు, సిఐ, లేబర్ ఆఫీస్‌లకు నోటీసులు పంపబడ్డాయి.

దీనికి స్పందించిన నల్లపాడు సిఐ వంశీధర్ కరంమిల్ యజమాని హేమంత్‌ని పిలిచి మాట్లాడి అతడి నుండి మొత్తం 55,000లు రికవరీ చేయడం జరిగింది.

ప్రమాదంలో గాయపడి, న్యాయంగా తనకు రావలసిన నష్టపరిహారాన్ని ఇప్పించినందుకు లైబర్‌లైన్‌లో పనిచేస్తున్న సురేష్, నరేష్ గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. *



అజ్ఞానం మనిషికి పెద్ద శత్రువు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

సక్సెస్ స్టోరీ

విశాఖపట్నం



# త్రాగునీటి హక్కు సాధన-కమ్యూనిటీతో కలిసి డిబిఆర్‌సి తీసుకువచ్చిన మార్పు

**విశాఖపట్నం ఏ.ఎస్.ఆర్. కాలనీలో నివసిస్తున్న కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా రెండు ముఖ్యమైన సమస్యలతో బాధపడుతున్నాయి.**

అవి- పేద కుటుంబాలపై కార్పొరేషన్ విధించిన ఇంటిపన్ను మరియు బిపిఎల్ కేటగిరిలో లేరనే కారణంతో వ్యక్తిగత త్రాగునీటి కనెక్షన్ లభించకపోవడం.

కాలనీలో ఎక్కువశాతం కుటుంబాలు పేదరిక పరిస్థితుల్లో జీవిస్తున్నప్పటికీ, అధికారిక రికార్డుల ప్రకారం 134 కుటుంబాల్లో కేవలం రెండు కుటుంబాలే బిపిఎల్ కేటగిరిలో ఉన్నట్లు చూపించారు. దీని కారణంగా మిగిలిన కుటుంబాలు వ్యక్తిగత నీటి కనెక్షన్ పొందాలంటే ఒక్కో కుటుంబం సుమారు రూ. 7,000/-లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వారికి శక్తికి మించిన భారం.

## కమ్యూనిటీ ఆధారిత చర్య:

త్రాగునీరు ఒక మౌలిక మానవ హక్కు అన్న విశ్వాసంతో దళిత బహుజన రిసోర్స్ సెటర్ (డిబిఆర్‌సి) కమ్యూనిటీ ఆధారిత చర్యలను ప్రారంభించింది. ప్రతి ఏరియాలో సంఘ కమిటీలను ఏర్పాటు చేసి, సమస్యలను గుర్తించడం, పరిష్కారాలను అన్వేషించడం, వాటి కొరకు సంఘటితంగా కృషి చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. ఈవిధంగా వ్యక్తిగత మంచినీటి కుళాయి పొందలేకపోవడానికి ప్రధాన కారణం వీరు మున్సిపల్ కార్పొరేషన్‌కు అధిక ఇంటిపన్ను చెల్లించడం అని గుర్తించడం జరిగింది. డిబిఆర్‌సి ప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు కలిసి పలు స్థాయిల్లో ప్రభుత్వ అధికారులను సంప్రదించారు. ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ, ప్రత్యక్ష సమావేశాల ద్వారా కాలనీ యొక్క వాస్తవ పరిస్థితిని మున్సిపల్, వాటర్ సప్లై, ట్రైబల్ వెల్ఫేర్ విభాగాల దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రారంభ దశలో విధాన పరిమితుల పేరుతో సమస్యను పక్కన పెట్టినప్పటికీ, డిబిఆర్‌సి నిరంతరంగా పర్యవేక్షించడం కొనసాగించింది.

## విధాన అడ్డంకులపై స్పష్టత:

ఈ ప్రక్రియలో ఒక కీలక విషయం బయటపడింది- అధిక ఇంటిపన్ను విధించడం వల్ల పేద కుటుంబాలు బిపిఎల్ కేటగిరిలోకి సాంకేతికంగా రాకుండా పోయారు. దాంతో వారు ప్రాథమిక సేవలను కోల్పోతున్నారు.

ఈ నిర్మాణాత్మక అన్యాయాన్ని సరిదిద్దడమే డిబిఆర్‌సి వ్యూహాత్మక లక్ష్యంగా మారింది. ఫీల్డ్ స్థాయి పరిశీలనలు, వివరమైన ప్రాతినిధ్యం, నిరంతర ఫాలోఅప్ ద్వారా కాలనీ వాస్త సామాజిక-ఆర్థిక స్థితిని అధికారులు గుర్తించేలా చేసింది.

## మార్పుకు దారితీసిన ఫలితాలు:

**డిబిఆర్‌సి కృషి ఫలితంగా..**

- హౌస్ ట్యాక్స్ రూ. 2,100 / 1,463 నుండి రూ. 54కు తగ్గింపు
- ఈ కుటుంబాలు ఇప్పుడు తిరిగి బిపిఎల్ కేటగిరిలోకి వచ్చాయి.
- అదనంగా 280 కుటుంబాలకు కూడా ఇంటిపన్ను తగ్గించడం జరిగింది.
- ఫలితంగా కుటుంబాలు ఇకపై రూ. 7,000/- చెల్లించకుండా వ్యక్తిగత త్రాగునీటి కనెక్షన్ పొందే అర్హత పొందాయి. *

## డిబిఆర్‌సి కృషితో

# 40 ఏళ్ళుగా ఇళ్ళపైనుండి వెళ్తున్న హైఓల్టేజి విద్యుత్తు లైన్ తొలగింపు





**ప్రకాశం జిల్లా దర్శి మండలం సాయినగర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన (ఎరుకుల, కాటి కాపరులు, దూదేకుల సాయిబులు, మాల, మాదిగ) సుమారు 1000 కుటుంబాలు గత 40 సంవత్సరాల ంగా నివసిస్తున్నారు. గ్రామం లోని 5 వీధులను కలుపుతూ అప్పట్లో ఇనుప కరెంట్ స్థంభాలు ఏ ర్పాటు చేయగా, ఆ మార్గంలో ఉన్న సుమారు 50 కుటుంబాల ఇళ్ళు పైనుండి హై ఓల్టేజి విద్యుత్తు లైన్లు వెళ్ళాయి.**

ఈ హై ఓల్టేజి లైన్లు ఇళ్ళ పైనుండి ఉండడంతో, విద్యుత్ శాఖ వారు స్తంభాలు నిలబెట్టడం సాధ్యం కాదని పేర్కొంటే ఈ 50 కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. పలితంగా వారు దశాబ్దాల పాటు కరెంటు లేకుండా జీవించాల్సి వచ్చింది.

ఇళ్ళ పైకప్పుల మీదుగా ప్రమాదకరమైన విద్యుత్ తీగలు ఉండడంతో, గత 40 ఏళ్ళుగా తాత్కాలిక రేకుల ఇళ్ళల్లోనే నివసించాల్సి వచ్చింది. కొత్త పక్కా ఇళ్ళు నిర్మించుకోవడం, పాత ఇళ్ళను మరమ్మత్తుల ం చేయించుకోవడం కూడా సాధ్య పడలేదు. భారీ వర్షాలు, గాలులు, తుఫానుల సమయంలో ఎప్పుడు కరెంట్ షాక్ కొడుతుందనే భయంతో వారు నిత్యం ఆందోళనలో జీవించారు. కొందరు కుటుంబాలు తమ ఇళ్ళల్లో ఉండలేక పొరుగు ఇళ్ళల్లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) బృందం గ్రామాన్ని సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడిన సందర్భంలో వారు తమ సమస్యను వివరించారు. గ్రామ సర్పంచ్‌లు, అధికారులు, స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని, ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని డిబిఆర్‌సికి విజ్ఞప్తి చేశారు.

వారి ఇక్కట్లను గమనించిన డిబిఆర్‌సి ప్రతినిధి నాగమణి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తప్పకుండా సమస్య పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చింది. మొదట దర్శి అర్బన్ విద్యుత్ శాఖ ఏఇ అంకమరావు గారిని కలిసి సమస్యను వివరించగా, ఇది హెవీ విద్యుత్ లైన్ కావడంతో పై అధికారుల పరిధిలో ఉంటుందని తెలిపారు. అనంతరం డీఈ గారిని కలిస్తే, వారు మున్సిపల్ కమిషనర్ గారి వద్దకు వెళ్ళాలని సూచించారు. కమిషనర్ గారి దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకువెళ్ళినా తక్షణం పరిష్కారం లభించలేదు.

చివరికి డిబిఆర్‌సి, ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ఈ అంశాన్ని పలుమార్లు ప్రస్తావించింది. డిబిఆర్‌సి నిరంతర ప్రయత్నాలను గమనించిన జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ డీఈ గారిని ఆదేశించారు.

డీఈ గారి సూచనల మేరకు ఏఈ అంకమరావు గారు క్షేత్ర స్థాయిలో పరిశీల న చేపట్టి, అక్కడి ప్రమాదకర పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే చర్యలు ప్రారంభించి, వారం రోజుల్లో 5 బజార్లకు కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి హై ఓల్టేజి విద్యుత్ లైన్లను మెయిన్ రోడ్డుకు మళ్ళించారు.

గతంలో సాయి నగర్‌లో 16 కిలోవాట్ల సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ మాత్రమే ఉండేది. అది ఒక ఫ్యాన్, రెండు బల్బులకు మాత్రమే సరిపోయేది. ఇప్పుడు మూడు వీధులకు కలిపి 100 కిలోవాట్ల సామర్థ్యం గల కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. హెవీ గేజ్ సామర్థ్యం ఉండడంతో, ప్రతి ఇంటికి మీటర్ తప్పని సరిగా ఉండాలని విద్యుత్ శాఖ సూచించింది. డిబిఆర్‌సి జోక్యంతో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మీటర్లు లేని కుటుంబాలకు ఉచితంగా మీటర్లు అందజేశారు.

**డిబిఆర్‌సి నిరంతర కృషి వల్ల** ▸ హై ఓల్టేజి విద్యుత్ లైన్లు ఇళ్ళపై నుండి తొలగించబడ్డాయి. ▸ అధిక ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు అయ్యాయి. ▸ ప్రతి ఇంటికి సురక్షిత విద్యుత్ సరఫరా సాధ్యమయింది.

**ఈ మార్పుతో సాయి నగర్ వాసులు భద్రతతో, గౌరవంతో జీవించే అవకాశం పొందారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేస్తూ, డిబిఆర్‌సి బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.** ✱

# ఎస్సీ, ఎస్టీలకు ప్రైవేటు యూనివర్శిటీల్లో రిజర్వేషన్ల విధానం తీసుకు రావాలి

**– కె.ఎస్. లక్ష్మణరావు,** మాజీ ఎమ్మెల్సీ






**రాష్ట్రం**లోని అన్ని ప్రైవేటు యూనివర్శిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేవిధంగా ప్రభుత్వం చట్టం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. 11.12.2025 గురువారం, అమరావతి రోడ్, గోరంట్ల లోని డి–స్వేర్ కన్వెన్షన్ హాల్ నందు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో **"దళిత గిరిజన బడ్జెట్: విద్య, జీవనోపాధి, హౌసింగ్‌పై రాష్ట్రస్థాయి సదస్సు"**ను దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అధ్యక్షతన నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలు, యూనివర్శిటీల్లో పీజీ విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రాకుండా నిరోధిస్తున్న జీవోయంఎస్.77ను రద్దు చేయాలని సూచించారు.

డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు– కొరివి వినయకుమార్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కేంద్రంలో రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలని, అన్ని సంక్షేమ వసతి గృహాలకు ప్రభుత్వమే సబ్‌ప్లాన్ నిధుల ద్వారా స్వంత భవనాలను నిర్మించి అన్ని వసతులు విద్యార్థులకు కల్పించాలని, ఉన్నతమైన విద్యను అందించే విధంగా చూడాలని వారన్నారు.

ఓక్సెన్ యూనివర్శిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ –డా॥ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నివేశ స్థలాలు కేటాయించి స్థలాలు చూపించకుండా పోవడం వలన లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు సమస్యలతో సతమతమవుతున్నారని, దీనిపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకొని వారికి నివేశ స్థలాలు చూపించి ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని వారన్నారు.

విజ్ఞాన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ –డా॥ పారా రమేష్ మాట్లాడుతూ దళిత గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 64 నుండి 68 శాఖలు ఉన్నాయని, ఆ శాఖల్లో ప్రధానంగా 34 శాఖలు దళిత గిరిజనుల అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, హౌసింగ్ కల్పించే విధంగా బడ్జెట్ కేటాయింపు చేస్తారని, దానిలో 12 నుండి 14 రకాల స్కిల్ డెవలప్‌మెంట్ కోసం, ఎడ్యుకేషన్, మెడికల్, ఇంటర్మీడియట్, స్కూల్, కాలేజ్, యూనివర్శిటీ స్థాయిల్లో స్కిల్ ట్రైనింగ్‌ను అందించాలని అన్నారు. దేశంలో 365 ప్రోగ్రామ్స్ నడుస్తున్నాయని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీల వలన డ్రాపౌట్స్ తగ్గి స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ పెరిగిందని వారన్నారు.

ఈ సదస్సులో డిబిఆర్‌సి డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్, చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డిబిఆర్‌సి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, బడ్జెట్‌వాచ్ కన్వీనర్లు జామి రమాదేవి, దార్ల కోటేశ్వరరావు, మల్లెల చిన్నప్ప, వివిధ కుల సంఘాల నాయకులు, రాష్ట్ర వ్యాప్తంగా 120 మంది పాల్గొన్నారు. ✱

# 77వ
# రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు






దొడ్డాపురం జెడ్‌పిహెచ్‌ఎస్, తిరుపతి జిల్లా



బోడసకుర్రు గ్రామం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా



ఎమ్‌పియుపి స్కూల్, విజయనగర్, చీరాల, బాపట్ల జిల్లా



సోషల్ వెల్ఫేర్ హాస్టల్, ధర్మాజీగూడెండెం, ఏలూరు జిల్లా

**రాష్ట్ర వ్యాప్తంగా 77వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో రాజ్యాంగ స్ఫృహను పెంచడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టారు.** రాష్ట్రం లోని పలు విద్యాలయాల్లో వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో డా. బి. ఆర్. అంబేద్కర్ కీలకపాత్ర పోషించారు. గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో స్థిరపరచిన మహానేతగా ఆయనను నిర్వాహకులు స్మరించారు.

అణగారిన వర్గాలకు హక్కులు, గౌరవంతో జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందని వివరించారు.

రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, సమానత్వం, న్యాయం వంటి అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తపరచారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలు నిర్వహణకు పూర్తి సహకారం అందించారు.

రాజ్యాంగ విలువలను యువతకు చేరవేయడమే అత్యంత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. *



మనిషి గొప్పతనం అతని జన్మలో కాదు, అతని ఆలోచనల్లో ఉంటుంది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో

# మద్యపానం, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు, ఎన్టీఆర్ మరియు బాపట్ల జిల్లాలలో మద్యపానం మరియు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో సుమారు 1400 మందికి అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా తెనాలిలోని కొలకలూరు కట్టలో తెనాలి ఏరియా కోఆర్డినేటర్ రజని అధ్యక్షతన జరిగింది. అధికారులు మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా వారి జీవితాల్ని కాపాడుకోవాలని, బాగా చదువుకోవాలని, పిల్లలకు విద్యపై ఏకాగ్రత కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలియజేశారు.

డిబిఆర్‌సి స్టేట్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత మాట్లాడుతూ మద్యపానం వల్ల కుటుంబంలో జరిగే కలతల గురించి వివరించారు. భార్య, భర్తల మధ్య జరిగే సమస్యల గురించి, తద్వారా కుటుంబం ఛిన్నాభిన్న అవుతుందని తెలియజేశారు. మద్యపానం, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను వివరించి అలాంటి వాటి జోలికి వెళ్ళకుండా ఉంటే కుటుంబాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి సచివాలయం స్టాఫ్ ఏపీఎం జయశ్రీ గారు, సిసి యుగంధర్ గారు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప పాల్గొన్నారు.



గాదె వెంకటరెడ్డి కాలనీ, బాపట్ల



అజిత్‌సింగ్ నగర్, విజయవాడ


యడ్ల లింగయ్య కాలనీ, తెనాలి



పుల్లూరు, ఎన్టీఆర్ జిల్లా



అంగలకుదురు జెడ్‌పిహెచ్‌ఎస్,
తెనాలి మండలం, గుంటూరు జిల్లా

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో

# బాలల హక్కుల వారోత్సవాలు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు-2025ను ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించబడ్డాయి.**

ఈ సందర్భంగా బాలల హక్కులు, భద్రత, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

పిల్లలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలు, పెంపొందించేలా వివిధ కార్యక్రమాల ం నిర్వహించారు. చిత్ర లేఖనం, వ్యాసరచన, నాటకాలు, ఆటలు వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

ఉపాధ్యాయులు, కమ్యూనిటీ వాలంటీర్లు కార్యక్రమాల విజయానికి తోడ్పడ్డారు. తల్లిదండ్రులు కూడా పాల్గొని బాలల హక్కుల ప్రాముఖ్యతను గుర్తించారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిబిఆర్‌సి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు పిల్లల్లో సామాజిక అవగాహనను పెంచాయని, భవిష్యత్తులోనూ బాలల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని డిబిఆర్‌సి వెల్లడించింది.


పెదపలకలూరు ఓఎల్‌సి, గుంటూరు



వెనిగండ్ల ఓఎల్‌సి, గుంటూరు


కంచికచెర్ల ఓఎల్‌సి, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా


ఆర్‌ఆర్ పేట ఓఎల్‌సి, విజయవాడ


అంగలకుదురు జెడ్‌పిహెచ్‌ఎస్,
తెనాలి మండలం, గుంటూరు జిల్లా


వాంబేకాలనీ ఓఎల్‌సి, విజయవాడ

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర డే - 2025

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నవంబర్ 15వ తేదీన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర డే-2025" కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరిగింది.**

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పరిశుద్ధతే ప్రధాన కర్తవ్యమని తెలియజేశారు.

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నోడల్ ఆఫీసర్ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాలు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగాస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ, అభివృద్ధి కోసం స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని గ్రామ వార్డు స్థాయిలలో ప్రజల బాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించాలని, శుభ్రమైన పరిసరాలు ఉండడం వలన రోగాల ం దూరమౌతాయని తెలియజేశారు. అనంతరం అన్నిచోట్లా ప్రతిజ్ఞ చేశారు.

డిబిఆర్‌సి స్టేట్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించి, చెట్లు నాటడం, పరిసరాలను శుభ్రం చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ కె. నిర్మల మాట్లాడుతూ హ్యాండ్‌వాష్ ప్రాక్టీస్, రోజువారీ స్వచ్ఛతా అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాలలో ఆరోగ్య కార్యకర్తలు, వార్డు ప్రజలు, సచివాలయం సిబ్బంది, డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు. *



వరదరాజ నగర, ఎస్టీ కాలనీ, తిరుపతి



కృషీ భవన్, గుంటూరు


సోషల్ వెల్ఫేర్ హాస్టల్, నర్సరావుపేట



పెదపలకలూరు, గుంటూరు



మేడికొండూరు, గుంటూరు జిల్లా



మేడికొండూరు, గుంటూరు జిల్లా

# అంతర్జాతీయ
# ఆదివాసీ దినోత్సవ వేడుకలు-2025

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలను అత్యంత దుర్భరమైన స్థితిలో జీవిస్తున్న ఆదివాసీల మధ్య నిర్వహించింది. ఈ సందర్భంగా వారికి గల రాజ్యాంగ హక్కులు, అవకాశాల్ని, ప్రత్యేక పథకాలపై అవగాహన కల్పించారు. డిబిఆర్‌సి సమాజానికి దూరంగా నివశిస్తున్న గిరిజనులకు వివిధ జిల్లాల్లో చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి గుంటూరు, పల్నాడు జిల్లాల డిబిఆర్‌సి ప్రతినిధి మల్లెల చిన్నప్పను సత్కరించారు.




కామవరపుకోట గ్రామం, ఏలూరు జిల్లా



ఎస్టీ కాలనీ, రాజుపాలెం, పల్నాడు జిల్లా




ఆర్.ఆర్ పేట, విజయవాడ




ప్రజిజ్ఞపురి కాలనీ, కురిచేడు, ప్రకాశం జిల్లా



అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గుంటూరు కలెక్టరేట్‌లో **ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి** గారిచే సన్మానించబడుతున్న డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప



**పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా** ఐఎఎస్., గారిని కలిసి డిబిఆర్‌సిని **"స్వచ్ఛ ఎన్జీఓ రాష్ట్ర స్థాయి అవార్డు"** కు సిఫారుసు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్న- డిప్యూటి డైరక్టర్, ప్రోగ్రామ్స్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, డిప్యూటి డైరక్టర్, ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ జె. నాగలక్ష్మి, స్టేట్ కోఆర్డినేటర్ ఎమ్. హేమలత, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఏరియా కోఆర్డినేటర్లు, టి. సాంబయ్య, జి. కోటిరత్నం, ఈశ్వరి తదితరులు




క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సంస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో రాజస్థాన్ లోని జోధ్‌పూర్‌లో ఎడెల్‌గివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన **"గ్రోప్లస్"** ప్రారంభ సదస్సులో **ఫియా సి.ఇ.ఒ., శ్రీ జాన్సన్ గారితో డిబిఆర్‌సి సి.ఇ.ఒ. దేవకుమార్**




ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 మరియు నియమావళి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రామాణిక నిర్వహణ విధానం Standard Operating Procedure (SOP) ని డిబిఆర్సి తెలుగులోకి అనువదించి ప్రచురించింది. **మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు** గారి సారధ్యంలో గుంటూరు ఏసీ కాలేజ్‌లో నిర్వహించిన సభలో ఆవిష్కరిస్తున్న **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ కె.ఎస్.జవహర్** గారు




డిబిఆర్సి కార్యాలయానికి విచ్చేసిన **తెలంగాణా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీ బక్కి వెంకటయ్య** మరియు ఇతర సభ్యులను సత్కరిస్తున్న డిబిఆర్సి బృందం


# దళిత బహుజన రిసోర్స్ సెంటర్

నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక, హోసన్న మినిస్ట్రీస్ దగ్గర, గోరంట్ల, అమరావతి రోడ్,
గుంటూరు-522 034. ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com